

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

బుధవారం, 26 జూన్ 2024



# శాసనసభలో ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపచేద్దాం

* సభ నియమావళిపై అవగాహన పెంచుకోవాలి... సభా సంప్రదాయాలు గౌరవించాలి
* శాఖాపరమైన అంశాలను, ప్రజా సమస్యలను అధ్యయనం చేసి చర్చల్లో పాల్గొనాలి
* మహిళల రక్షణ విషయంలో ఎక్కడా రాజీపడవద్దు
* గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతున్నాం
* పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు త్వరలో అభినందన కార్యక్రమం
* నియోజకవర్గాల పర్యటనకు ప్రణాళిక రూపొందిస్తున్నాము
* జనసేన శాసనసభ్యులకు సభ నియమావళిపై అవగాహన కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: 'మనపై ప్రజలు ఎన్నో ఆశలతో... ఆకాంక్షలతో ఉన్నారు. భారీ మెజారిటీలతో, 100 శాతం స్ట్రయిక్ రేట్ తో గెలిపించి శాసన సభకు పంపించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను సభలో ప్రతిఫలింపచేద్దాము' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. జనసేన పార్టీ శాసన సభ్యులకు మంగళవారం ఉదయం సభా వ్యవహారాలు, నియమావళి, సంప్రదాయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "మన నుంచి గెలిచినవారిలో ఎక్కువ శాతం శాసనసభ వ్యవహారాలకు కొత్తవారే. అందరం సభ నియమావళి, సంప్రదాయాలపై అవగాహన తెచ్చుకోవాలి. నియమావళిని పాటిస్తూ, సంప్రదాయాలను గౌరవించాలి. సభలో హుందాగా ఉండాలి. మన నడవడిక, చర్చించే విధానం ప్రజల మన్ననలు పొందాలి. సభలో కొద్ది రోజుల కిందటే ప్రమాణం చేశాము. ఇక్కడి నుంచి తొలి 100 రోజులు పాలనాపరమైన విషయాలపై అవగాహన, అధ్యయనంపై కూడా దృష్టిపెట్టండి. ప్రభుత్వ శాఖలను, పాలనపరమైన విధివిధానాలను, నిబంధనలను, పథకాలను, వాటి అమలు తీరునీ, సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా చేరుతున్నాయా లేదా... లాంటి విషయాలను అధ్యయనం చేయాలి. ఆ తరవాత మీరు చేసే చర్చలు ఎంతో బలంగా ఉంటాయి.

* శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలి. ప్రజా సంక్షేమం, అభివృద్ధి సమంగా సాగాలి. గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పన ఎంతో అవసరం ఉంది. శాంతిభద్రతల పరిరక్షణకు ఎక్కడా రాజీపడవద్దు. మహిళల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వండి. గంజాయి, మాదకద్రవ్యాల మాఫియా ఆందోళనకర పరిస్థితులు సృష్టించాయి. డ్రగ్స్ ముఠాలు, బ్లేడ్ బ్యాచ్ ల నుంచి యువతను కాపాడుకోవడం సమాజానికి ఎంతో అవసరం. ఆ ముఠాలపై ఉక్కుపాదం మోపుతున్నాము.

* మర్యాదపూర్వకమైన భాష వాడాలి


విషయాన్ని చెప్పేటప్పుడు భావ తీవ్రత ఉండవచ్చు. భాష సరళంగా, మర్యాదపూర్వకంగా ఉండాలి. అధికారులు, ఉద్యోగులతో మాట్లాడేటప్పుడు, చర్చల్లో పరుష పదజాలం వాడవద్దు. ప్రజలతో గౌరవంగా ఉంటూ వారు తమ బాధలు, సమస్యలు చెబితే జాగ్రత్తగా వినాలి.

* నియోజకవర్గాల్లో జనవాణి చేపట్టండి

మన పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు అభినందన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించాము. ఈ కార్యక్రమం అయిన తరవాత మీరు నియోజకవర్గ స్థాయిలో అభినందన కార్యక్రమాలు చేపట్టండి. మీ గెలుపు కోసం తోడ్పడిన కూటమి నాయకులను, మన పార్టీ నాయకులను అభినందించండి. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో నిస్వార్థంగా పని చేసిన జన సైనికులు, వీర మహిళలను, సభలు, కార్యక్రమాల్లో వాలంటీర్లుగా పని చేసిన వారిని గుర్తించండి. వారి కోసం ప్రత్యేకంగా కృతజ్ఞత కార్యక్రమాలు నిర్వహించాలి. వారితో గౌరవభావంతో ఉండాలి. మన పార్టీ శ్రేణులను బలోపేతం చేసే బాధ్యత మీపై ఉంది. ఇటువంటి అవగాహన చర్చలు ప్రతి నెల నిర్వహించుకుందాము. అలాగే నియోజకవర్గాల్లో పర్యటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. జనసేన పక్షాన చేసిన జనవాణి కార్యక్రమం ఎంతో విజయవంతం అయింది. మీరు కూడా నియోజకవర్గ స్థాయిలో ప్రతి నెలా జనవాణి చేపట్టండి" అన్నారు.

* బడ్జెట్ సమావేశాల చర్చల్లో ప్రభావశీలంగా పాల్గొనాలి: శ్రీ నాదెండ్ల మనోహర్

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "బడ్జెట్ సమావేశాలు త్వరలో మొదలు కాబోతున్నాయి. నూతనంగా ఎన్నికైన సభ్యులు ఈ సమావేశాల ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకోగలుగుతారు. మనం సభలో లేవనెత్తే అంశాలు, చర్చల్లో పాల్గొనేందుకు తగిన అధ్యయనం చేయాలి. మన నియోజకవర్గ అంశాలను ప్రస్తావించడంతోపాటు వాటిని రాష్ట్ర స్థాయి కోణంలో సభలో చర్చించడం కూడా ముఖ్యం" అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శాసన సభ్యులు పాల్గొన్నారు.




## 1వ తేదీ నుంచి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటన

శతఘ్ని న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు జులై 1వ తేదీ నుంచి తన పిఠాపురం నియోజక వర్గంలో పర్యటించనున్నారు. అదే రోజు సాయంత్రం పిఠాపురంలో వారాహి సభ నిర్వహిస్తారు. తనను గెలిపించిన పిఠాపురం నియోజక వర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేస్తారు. మూడు రోజులపాటు పిఠాపురంతోపాటు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటారు. కాకినాడ జిల్లా అధికారులు, పిఠాపురం నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షిస్తారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేకంగా సమావేశం కావాలని నిర్ణయించారు.

* 29వ తేదీన కొండగట్టుకు...

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ నెల 29వ తేదీన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్తారు. స్వామివారిని దర్శించుకొని పూజాదికాలు నిర్వహిస్తారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 26 జూన్ 2024




# దేశం మెచ్చేలా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థకు సొబగులు



* విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా పని చేస్తా
* గత ప్రభుత్వంలో నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టేలా కలిసికట్టుగా పని చేద్దాం
* ఉద్యోగులను చిన్నచూపు చూడను.. వారిని నా కుటుంబ సభ్యులుగా పరిగణిస్తాను
* సమస్యలను వినేందుకు, వాటిని సాధ్యమైనంత వేగంగా పరిష్కరించేందుకు కృషి
* సమస్యలను చెప్పడమే కాదు... ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గం సూచించండి
* పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులతో ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ సమావేశం
* ఉద్యోగుల సమస్యలు ఆసాంతం వింటూ... వాటిని నోట్ చేసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'భారత దేశం మెచ్చేలా, జాతి మొత్తం ఆంధ్ర ప్రదేశ్ వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేద్దాం... దీనికి నేను కంకణబద్ధుడినై పని చేస్తాను. నా ఒక్కడి వల్లనే ఈ మహా క్రతువు పూర్తి కాదు. ఉద్యోగుల సహకారం, సూచనలు నాకు చాలా అవసరం. దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషిస్తారని బలంగా విశ్వసిస్తున్నాను' అని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామాత్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు పతనం అయ్యాయి అన్నారు. వాటిని తిరిగి గాడిలోపెట్టడం సాధారణ విషయం కాదు.. అయినా ప్రజలకు ఉపయోగపడేలా వ్యవస్థలకు మళ్లీ జీవంపోసేలా బలమైన సంకల్పంతో పని చేస్తానని ఉద్ఘాటించారు. మంగళవారం మంగళగిరిలోని శ్రీ పవన్ కళ్యాణ్ గారి నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. శాఖల్లోని సమస్యలు, గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలు, వారి పదోన్నతులు, ఇతర శాఖాపరమైన అంశాలను పూర్తిస్థాయిలో శ్రీ పవన్ కళ్యాణ్ గారికి నివేదించి, వాటి వివరాలను ప్రత్యేకంగా తెలియజేశారు. వీటిని ఆసాంతం విన్న ఉపముఖ్యమంత్రివర్యులు వాటిని ప్రత్యేకంగా నోట్ చేసుకున్నారు.

* వ్యవస్థలను ఎంత తీవ్రంగా దెబ్బ తీశారో శ్వేత పత్రాల ద్వారా వెల్లడిస్తాము

వినతి పత్రాలను స్వీకరించిన అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని ఎంత తీవ్రంగా దెబ్బ తీశారనేది... వ్యవస్థలను ఎంత నాశనం చేశారనే విషయాలను, కీలక శాఖల్లోని వాస్తవాలను ప్రజల ముందు పెట్టేందుకు శాఖల వారీగా శ్వేత పత్రాలు విడుదల చేస్తాము. పంచాయతీరాజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తాను. ఎంతో ఇష్టంతోనే ఈ కీలకమైన శాఖలను తీసుకున్నాను. వ్యవస్థ మొత్తం అద్భుతంగా పని చేసేలా ముందుకు తీసుకెళ్తాను. సరైన నాయకత్వం లేకపోతే వ్యవస్థలు ఎలా నాశనం అవుతాయో గత ప్రభుత్వ పాలకులు ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. మళ్లీ వ్యవస్థలను గాడిలోపెట్టేందుకు, అవి పూర్తిగా ప్రజల కోసం పని చేసేలా తయారు చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేద్దాం. ఉద్యోగులకు అన్ని విధాలా అండగా నిలుస్తూ, సాధక బాధకాలను అర్థం చేసుకుంటూ పునరుత్తేజం కలిగించేలా పాలన ఉంటుంది.

* వింటాను... ఆలోచిస్తాను... పరిష్కారం చూపుతాను

ఉద్యోగులు ప్రభుత్వంలో భాగం. వారికి నేను ప్రత్యేకంగా గౌరవం ఇస్తాను. నేను ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకునే. మీ సమస్యలన్నీ నాకు తెలుసు. ఒకటో తేదీన జీతం రాకపోతే ఎంత కష్టమో కూడా అర్థం చేసుకోగలను. నేను ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రాత్రికి రాత్రి అద్భుతాలు చేసేస్తాను అని చెప్పను. ఉద్యోగుల వేదన వింటాను. వారి సూచనలను స్వీకరిస్తాను. మొదట మీ బాధలు ఆసాంతం వినేందుకు ప్రయత్నిస్తాను. అప్పటికప్పుడు పూర్తి చేసే సమస్యలు ఉంటే యుద్ధ ప్రాతిపదికన స్పందిస్తాను. ఓ సగటు సాధారణ మధ్య తరగతి ప్రభుత్వ ఉద్యోగి కుటుంబం నుంచి వచ్చిన స్థాయిని నేను ఎప్పుడు మరిచిపోను. మీ కష్టాలు అన్ని నాకు తెలుసు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొనే కష్టాలను నా కుటుంబంలోని కష్టాలుగానే చూస్తాను.

* గత ప్రభుత్వం మిమ్మల్ని భయపెట్టింది.. మేము మిమ్మల్ని అర్థం చేసుకుంటాం

పెను తుపాను తర్వాత మళ్లీ ఇంటిని చక్కదిద్దుకోవాలి. రాష్ట్రానికి అలాంటి సమయం ఇది. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పాలకులు, ఉద్యోగులు పని చేసి వ్యవస్థలను నిలబెట్టాలి. ప్రజలకు పూర్తిస్థాయిలో వాటి సేవలు అందాలి. దీనికి ఏం చేద్దాం అనేది మీరు చెప్పండి. ఈ క్రతువులో మీ సమస్యలు ఉంటే వాటిని మాకు తెలియజేయండి. వ్యవస్థలతో పాటు ఉద్యోగుల సమస్యలు తీర్చే బాధ్యత తీసుకుంటాను. ఉద్యోగ సంఘాల నాయకులు సమస్యను వివరించడమే కాదు. దానికి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కూడా సూచించండి. దానిపై తగిన సహేతుకమైన నిర్ణయం మేము తీసుకుంటాం. ప్రభుత్వ వెన్నెముక ఉద్యోగులే. వారిని నిర్లక్ష్యం చేసే వ్యక్తిని కాదు. చిన్న చూపు చూసే వ్యక్తిని అంతకంటే కాదు. మీ సమస్య నా సమస్యగా భావిస్తాను. మీ సమస్యలన్నీ వినగలిగే శక్తి పూర్తిస్థాయిలో ఉన్న వాడిని.

* కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ లను గత ప్రభుత్వం ఇవ్వలేదు

రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయింది. ఇప్పటికీ ఆర్థికంగా వణుకుతూనే ఉంది. ఆర్థికంగా రాష్ట్రం పరిస్థితి గాడిన పడాలి. దీనికి పాలకులు, ప్రభుత్వ ఉద్యోగుల సమన్వయం అవసరం. రాష్ట్రానికి పెట్టుబడులు రావడంతో పాటు బలమైన అభివృద్ధి జరిగితేనే రాష్ట్రం మళ్లీ గాడిన పడుతుంది. గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి అందే పథకాలకు కనీసం మ్యాచింగ్ గ్రాంట్లు కూడా ఇవ్వకుండా, వాటి ప్రతిఫలాలు ప్రజలకు దక్కకుండా చేశారు. 15వ ఆర్థిక సంఘంకు సంబంధించి దాదాపు రూ. 1600 కోట్లు రావాల్సి ఉంది. జలజీవన్ మిషన్ వంటి గొప్ప పథకాలకు సరైన మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడంతో వాటి ఫలాలు అందలేదు. వాటన్నింటినీ సరిదిద్దాల్సిన అవసరం ఉంది. కేంద్ర పథకాలను పూర్తిస్థాయిలో వాడుకుంటే రాష్ట్రానికి చాలా మేలు జరుగుతుంది. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, భద్రత దృష్టిలో ఉంచుకొని పనిచేయాలి. ఉద్యోగులకు జీతాలు పెంచడం మాట దేవుడెరుగు. ఒకటో తేదీన జీతాలు వస్తే చాలు అనే స్థితికి గత ప్రభుత్వం తీసుకెళ్లింది. అలాంటి పరిస్థితులు మళ్లీ ఉత్పన్నం కాకుండా కూటమి ప్రభుత్వం పాలనను ముందుకు తీసుకెళ్తుంది. దీనికి ఉద్యోగుల అందరి సహాయసహకారాలు కావాలి. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకొని ఉద్యోగులంతా ఐక్యతగా పనిచేసి పాలనను సమర్థవంతంగా ముందుకు నడిపిస్తారని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి ఉద్యోగ సంఘాల నుంచి అందిన వినతులు

* ఉద్యోగ సంఘాలను సైతం గత ప్రభుత్వం భయపెట్టింది. జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి తెచ్చారు. జీపీఎఫ్ నిధులు మళ్లించేశారు. ఒకటో తేదీనే జీతాలు ఇవ్వాలి. విశ్రాంత ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందాలి. జీపీఎఫ్ లోన్లు, సరండర్ లీవ్ ల వేతనాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్ అందాలి. 12వ పీఆర్సీ కమిషనర్ తోపాటు తగినంత సిబ్బందిని వెంటనే నియమించాలి. పెండింగ్ లో ఉన్న డీఏ ఎరియర్స్ చెల్లించాలి. – ఏపీ జేఏసీ అమరావతి

* కొత్త జిల్లాలకు సంబంధించి డీఎల్పీఓ పోస్టులను ప్రతి జిల్లాకు పూర్తి స్థాయిలో ఇవ్వాలని, పంచాయతీ డివిజనల్ అధికారి లేదా దానికి తగిన హోదా కలిగిన అధికారులతో వాటిని భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిక్ అండ్ డివిజనల్ పంచాయత్ ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతి సభ్యులు కోరారు.

* ఎంపీడీవో పదోన్నతుల్లో సూపరిండెంట్ లకు తగిన విధంగా న్యాయం చేయాలని 34 శాతం కోటాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టిరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కోరారు.

* గతంలో మేజర్ గ్రామపంచాయతీల అధికారులను కార్యనిర్వాహణ అధికారిగా (ఈవో)గా పిలిచేవారు. 2002 తర్వాత ఆ హోదాను తొలగించి పంచాయతీ సెక్రటరీగా చేశారు. ఒక పంచాయతీ సెక్రటరీ గ్రేడ్ 6 నుంచి గ్రేడ్ 1 వరకు రావడానికి 15 నుంచి 20 ఏళ్లు పడుతుంది. అదే పేరుతో పని చేయడం వల్ల ఉద్యోగుల్లో నిరాశ వ్యక్తమవుతోందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

* గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న ఈ పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ ఈ పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్ అసోసియేషన్ కోరింది.

* 2018-19 సంవత్సరాల్లో భారీగా గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందని, వాటి బిల్లులు ఇప్పటికీ అందకపోవడంతో కాంట్రాక్టర్లు పూర్తి స్థాయిలో ఇబ్బంది పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు చెప్పారు.

* మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేసిన విధంగా 23 శాతం పీఆర్సీ జీతాల పెంపుదల చేయాలని, కొన్ని క్యాడర్ల సిబ్బందికి గ్రేడ్స్ ఫిక్సేషన్ పై ప్రభుత్వం పంపిన కమిటీ రిపోర్టు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కోరారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 26 జూన్ 2024







## వారాహి అమ్మవారి ఆరాధనతో దీక్షకు శ్రీకారం



శతఘ్ని న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారాహి దీక్షకు మంగళవారం శ్రీకారం చుట్టారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉదయాన్నే వారాహి అమ్మవారి ఆరాధనతో దీక్ష ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేశారు. సంధ్యాసమయంలోను వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11 రోజులపాటు వారాహి దీక్షలో ఉంటారు.

## లైటింగ్ మరియు రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని జనసేన డిమాండ్



శతఘ్ని న్యూస్: తెలంగాణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలం, ములకలపల్లి మండల సెంటర్లో సెంట్రల్ లైటింగ్ మరియు రోడ్డు విస్తరణ పనులు మొదలుపెట్టి ఆపి నెలలు గడుస్తున్నాయి. ఈ కారణంగా ప్రయాణికులు సెంటర్ కు వచ్చినప్పుడు నిలువ నీడ లేక ఎండలకు అల్లాడిపోతున్నారు. చిన్న చిన్న వ్యాపారస్తులు షాపు ముందు రేకులు లేక వ్యాపారం తగ్గిపోయి ఇబ్బంది పడుతున్నారు. మరియు వర్షాకాలం మొదలైంది కాబట్టి రోడ్డు ప్రక్కల నీళ్లు నిలవడంతో దోమల పెరిగిపోయి అనేక రకాల విష జ్వరాలు వచ్చే అవకాశం ఉంది. కావున ఈ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఈ రోడ్డు పనులకు సంబంధించిన అధికారులు కాంట్రాక్టర్ లు స్పందించి ఈ సెంటర్ లైటింగ్ మరియు రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ములకలపల్లి మండల అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్, ఉపాధ్యక్షులు పొడిచేటి చెన్నారావు, కందుకూరి వినీత్, మండల నాయకులు బొక్క వెంకటేశ్వర్లు, నాగరాజు నాయక్, నక్కన రమేష్, దాసి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దాశరథి దళాయికి మనం గ్రూపు ఆర్థికసహాయం




శతఘ్ని న్యూస్: కవిత మండలము, వి.జల్లుపుట్టగ గ్రామంలో గత కొద్ది రోజులుగ అనారోగ్యంతో బాధపడుతున్న జల్లుపుట్టుగ గ్రామ నివాసి దాశరథి దళాయికి మంగళవారం మనం గ్రూపు కుక్కిలిపుట్టుగ (వైజాగ్) వారు రూపాయలు 35,000/- ఆర్థికసహాయం అందించడం జరిగింది. వారికి జల్లుపుట్టుగ గ్రామం తరుపున మరియు యూత్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

## జనసేన నేతలకు వినతి



శతఘ్ని న్యూస్: ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి వారి సమస్యలను తీసుకు వెళ్ళమని ఏ.పి.ఎస్.ఆర్.టీ.సి రిటైర్ ఉద్యోగులు మరియు వెటర్నరీ డాక్టర్లు మంగళవారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మరియు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ ని కలిసి వారి అర్జీలను ఇవ్వటం జరిగింది.

## ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని కలిసిన వాసగిరి మణికంఠ




శతఘ్ని న్యూస్: మంగళగిరి, ఇటీవల ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొణిదెల పవన్ కళ్యాణ్ ని మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ వందకు వంద శాతం విజయంతో అసాధ్యాన్ని కూడా సాధ్యం చేసి, దేశ రాజకీయాల్లోనే కనీవినీ ఎరుగని చారిత్రాత్మక విజయం మీ సారథ్యంలో నమోదు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి అనంత జిల్లా వ్యాప్తంగా ఎన్.డి.ఏ కూటమి విజయానికి చాలామంది జనసేన శ్రేణులు కష్టపడ్డారని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని, అలాగే గుంతకల్ నియోజకవర్గంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ అతి త్వరలోనే పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, అన్ని నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించి, అభివృద్ధికి సహకరిస్తానని భరోసానిచ్చారు.

## ఉపముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన గర్భాన



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ మంగళగిరి కార్యాలయంలో జనసేన పార్టీ అధినేత మరియు ఆంధ్రరాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'తోటపల్లి ఎడమ కాలువ ఆధునికరణ' సమస్యను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కాలువకు సంబందించిన వివరాలను పరిశీలించి సమస్య పరిష్కారం అయ్యేటట్లు చర్యలు చేపట్టి రైతాంగానికి అండగా నిలుద్దామని పవన్ కళ్యాణ్ అన్నారు.

## నీచ సంస్కృతికి తెరలేపుతున్న 29వ వార్డు సచివాలయ సిబ్బంది అని ఆరోపించిన నంద్యాల జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: నంద్యాల, 29 వార్డ్ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటం లేకపోవడంతో స్థానిక జనసైనికులు ఫోన్ ద్వారా జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్, గురులకు తెలియజేశారు. వారు వెంటనే స్పందించి సచివాలయం వద్దకు వెళ్లి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో లేకపోవడంతో నంద్యాల మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి సచివాలయం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరగా వెంటనే స్పందించిన కమిషనర్ సచివాలయ సిబ్బందికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో సచివాలయంలో పెట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.


## చిత్రాడ గ్రామ ప్రజలు ఇబ్బందులు తెలుసుకున్న జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: పిఠాపురం మండలం, చిత్రాడ గ్రామ అభివృద్ధి కోసం గ్రామ సమస్యలు జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ కి వివరించగా జలజీవన మిషన్ త్రాగునీరు సమస్య మీద చిత్రాడ గ్రామ ప్రజలు ఇబ్బందులు తెలుసుకున్న జనసేన నాయకులు దాని పరిష్కారానికి జనసేన నాయకులకు తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇవ్వగా మంగళవారం తక్షణమే అధికారులు వచ్చి ఏఈ ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ సచివాలయం సెక్రటరీస్ వాటర్ ట్యాంక్ పరిశీలించి ప్రజలు సమస్యలు అలాగే పైపులైన్ వీధుల్లో చెక్ చేయడం జరిగింది. తక్షణమే దీనిపై చర్యలు తీసుకుని తొందరగా తాగునీటి సమస్య పరిష్కరిస్తామని జనసేన నాయకులకు తెలియజేయడం జరిగింది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 26 జూన్ 2024




## వైసీపీ కార్యాలయాలను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలి



శతఘ్ని న్యూస్: నెల్లూరు సిటీలోని వెంకటేశ్వరపురం దగ్గర జనార్ధన్ రెడ్డి కాలనీలో గతంలో పేదల టిడ్కో ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో నిబంధనలకు విరుద్ధంగా, ప్రజా సంపదను ఆక్రమిస్తూ కట్టిన వైసిపి భవనాలను వెంటనే ప్రభుత్వానికి అప్పజెప్పాలి అంటూ జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిది వేములపాటి అజయ్ గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలన వారు ఆడిందే ఆట, పాడిందే పాట, చెప్పిందే న్యాయం, చేసిందే చట్టంగా వ్యవహరించారు. పేదలకు ఆరు అంకణాలు స్థలాలు ఇచ్చేదానికి 66 సార్లు ఆలోచించి, చివరకి అది కూడా ఇవ్వకుండా వైసిపి నాయకులు వ్యక్తిగతంగా దోచేసిన భూములే కాకుండా, ఇప్పుడు ఏకంగా వైసిపి పార్టీ భవనాల పేరుతో కూడా పేదల భూములను దురాక్రమణ చేసారు. రాజులను, రాజరికాలను, సామంత రాజులను మరపించే విధంగా రాజద్రోహం కేసులు, రాచరిక అలవాటులను తిరిగి గుర్తుచేసిన వైసీపీ పతనమైంది. పేదలకు ఇవ్వాల్సిన టిడ్కో భూములు అయితే ఏమి , ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన భూములు అయితే ఏమి, ఎక్కడపడితే అక్కడ, ఎలాపడితే అలా అన్యాయంగా ఆక్రమించి ఆర్భాటంగా వైసిపి పార్టీ భవనాలను నిర్మించడం హేయమని చర్య. ఆ రోజున ఈ దుష్ట వైసీపీ నాయకులకు సహరించిన అధికారులు అందరూ కూడా ఈ దుర్మార్గానికి బాధ్యులే. మరొకసారి ఈ విధమైన చర్యలు జరగకుండా, ఎవరు కూడా ఇలాంటి నీచులకు సహకరించడానికి భయపడేటట్లు అధికారుల మీద కూడా చర్యలు తీసుకుని, శిక్షలు పడేటట్లు చూడాలి. ఈ వైసీపీ భవన నిర్మాణ బాధ్యతలని జగన్ కి అత్యంత ఆప్తుడైన రాంకీ ఇన్‌ఫ్రా అనే సంస్థకి అప్పజెప్పడం, ఈ నిర్మాణాలకు బదులుగా రాంకీ ఇన్‌ఫ్రా వాళ్ళకి అనకాపల్లిలో జగన్ 50 ఎకరాలు కట్టబెట్టి అందులో పది ఎకరాలకు మాత్రమే డబ్బు కట్టించడం చూస్తుంటే మాకు పూర్వపు రోజులు గుర్తొస్తున్నాయి, వస్తుమార్పిడి పద్ధతి అనేది పూర్వపు రోజుల్లో అలవాటులో ఉండేది, అవన్నీ మర్చిపోయిన రోజుల్లో పాత పద్ధతులను జగన్ గుర్తుచేస్తున్నాడు. 26 జిల్లాల్లో కలిపి దాదాపుగా 42.24 ఎకరాలు కేటాయించగా, వాటి విలువ రూ.688 కోట్లు ఉంటుందని అంచనా వీటన్నిటిని సమగ్రంగా పరిశీలించి న్యాయమైన చర్యలు తీసుకొని జగన్ చెప్పినట్లుగా అక్రమ కట్టడాలను ప్రభుత్వానికి అప్పగించాల్సిందిగా, మేము జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన సీనియర్ నాయకులు, నూనె మల్లికార్జున యాదవ్, రవి, కారంపూడి కృష్ణ రెడ్డి, శ్రీరామ్, చిరంజీవి యువత అధ్యక్షులు సురేష్, కృష్ణ పెన్నా రిజినల్ కో-ఆర్డినేటర్ నగరత్నం యాదవ్, గుర్రం కిషోర్, సుధా మాధవ్, కోవూరు నాయకులు హరిరెడ్డి, భక్తవత్సల్ నాయుడు, శ్రీకాంత్, పవన్, హేమచంద్ర యాదవ్, ప్రశాంత్ గౌడ్, మౌనిష్, శరవణ, శ్రీను, ఇసాక్, బాలు, చిన్న రాజా, వీరమహిళలు ఇందిరా, భారతి, హసీనా, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ ఆఫీస్ మరియు ధాన్యం గోడౌన్ లను పరిశీలించి ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

శతఘ్ని న్యూస్: నర్సాపురం, మంగళవారం నర్సాపురం నియోజకవర్గం ఏ.ఎం.సి మార్కెట్ యార్డ్ ఆఫీస్ మరియు ధాన్యం గోడౌన్ లను పరిశీలించి, అధికారులతో పలు విషయాలపై వివరణ కోరిన నర్సాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన-టీడీపీ-బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



## రైతులకు విత్తనాల పంపిణీ

శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ బాబు ముచ్చటగా 3వ సారి 16వ అసెంబ్లీ సమావేశంలో ప్రమాణస్వీకారం చేసుకొని మొదటి కార్యక్రమంగా మంగళవారం తేది కంచిలి మండలం గోకర్ణపురం గ్రామంలో రైతులకు విత్తనాలు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఇచ్ఛాపురం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ బాబు, మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ దాసరి రాజు కంచిలి గవర్నమెంట్ హైస్కూల్ లో విద్యార్థులకు బుక్స్ కిట్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కంచిలి మండల అధ్యక్షులు డొక్కరి ఈశ్వరరావు, వీర మహిళలు, జనసైనికులు మరియు కూటమి అభ్యర్థులు టీడీపీ నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఏపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, నంద్యాల తొలి మహిళా ఎంపీగా ప్రమాణం చేసిన బైరెడ్డి శబరికి అభినందనలు తెలిపిన కొట్టె మల్లికార్జున

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో నంద్యాల జిల్లా టిడిపి-బిజెపి-జనసేన కూటమి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి నంద్యాల తొలి మహిళా ఎంపీగా లక్ష 11 వేలకు పైగా భారీ మెజారిటీతో బైరెడ్డి శబరి విజయం సాధించడం జరిగింది. బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ద్వారా ఎన్నికైన 21 ఎంపీ అభ్యర్థుల్లో కేవలం ఇద్దరే మహిళలు ఉన్నారు. అందులో ఒకరు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి అమ్మ, ఇంకొకరు శబరి అక్క, టిడిపి నుండి గెలుపొందిన 16 ఎంపీ అభ్యర్థుల్లో ఓకె ఒక మహిళ ఎంపీ శబరి అక్కను ఇటీవలే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లోకసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. 18 వ లోక్ సభ ఎన్నికలలో ఎంపిక అయిన అభ్యర్థులను ప్రొటెం స్పీకర్ భర్తుహరి ప్రమాణం చేపించారు. 72 సంవత్సరాల నంద్యాల లోక్ సభ చరిత్రలో 39 యేళ్ళ వయస్సులోనే నంద్యాల తొలి మహిళా ఎంపీగా గెలిచి చరిత్ర సృష్టించిన బైరెడ్డి శబరి ఢిల్లీ పార్లమెంట్ భవన్ లో ఈశ్వరుడి సాక్షిగా తెలుగులో ప్రమాణం చేయడం పట్ల తెలుగు వాడిగా, రాయలసీమ బిడ్డగా గర్వపడుతున్నాను. భారతదేశంలో నంద్యాల జిల్లాకు ప్రత్యేక స్థానం కలదు. భారత రాజ్యాంగంలోనే కీలక పదవులు అయిన రాష్ట్రపతిగా పని చేసిన నీలం సంజీవరెడ్డి, ప్రధానమంత్రిగా పని చేసిన పీవీ నరసింహారావు, అలాగే అయిదు సార్లు నంద్యాల ఎంపీగా గెలుపొంది కేంద్ర మంత్రి వర్యులుగా, కర్ణాటక, ఒడిషా రాష్ట్రాలకు గవర్నర్ గా పని చేసిన పెండెకంటి సుబ్బయ్య లాంటి ప్రముఖులు నంద్యాల నుండి ఎంపీగా గెలుపొంది దేశానికి, ప్రజలకు సేవ చేసిన వాళ్ళే... అలాంటి ప్రముఖుల జాబితాలో తొలి మహిళా ఎంపీగా గెలిచి చరిత్ర సృష్టించడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 18వ లోక్ సభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఎంపిక అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. రాబోయే రోజుల్లో మహిళా కోటాలో కేంద్రమంత్రి అవుతారు అనే నమ్మకం ఉందని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో పేర్కొన్నారు.




SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 26 జూన్ 2024


## క్రెడాయి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు ఘన సన్మానం




శతఘ్ని న్యూస్: రాజానగరం, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గం నుంచి 34,049 ఓట్ల అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను కార్పొరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయి) ఘనంగా సత్కరించింది. మంగళవారం సాయంత్రం రాజమండ్రిలోని మంజీరా హోటల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్రెడాయి అధ్యక్ష కార్యదర్శులు ఇంకా అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే బత్తులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర టూరిజం & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, నిడదవోలు శాసనసభ్యులు కందుల దుర్గేష్ పాల్గొన్నారు. వీరితోపాటు రాజమండ్రి అర్బన్, రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమండ్రి సిటీ జనసేన ఇన్చార్జ్ అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ పాల్గొని బత్తుల బలరామకృష్ణకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ సభ్యులతో పాటు, టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.









## అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే కేబినేట్ నిర్ణయాలు: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, హామీలను ఇవ్వడమే కాదు, ఆ హామీలను అమలు చేసి చూపుతున్న ప్రభుత్వం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో–కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. మంగళవారం ఆయన కార్యాలయంలో విలేకర్లతో బాలాజి మాట్లాడుతూ 'ఐదు తొలి సంతకాల' అమలుకు రంగం సిద్ధమైందని, కొత్త ప్రభుత్వ తొలి కేబినెట్ సమావేశంలోనే కీలక నిర్ణయాలపై ఆమోదముద్ర పడిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రధానమైన హామీల అమలు దిశగా రాష్ట్ర మంత్రివర్గం మొదటి సమావేశంలోనే కీలక నిర్ణయాలు తీసుకోవడం హర్షనీయమన్నారు. ఐదు సంతకాల హామీల అమలు వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరే అవకాశం ఉందని బాలాజి వెల్లడించారు. లక్షల మంది నిరుద్యోగుల ఎదురు చూపులు ఫలించేలా మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సమ్మతి తెలిపిందని. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన అత్యంత దుర్మార్గపు చట్టమైన ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు, 65.30 లక్షల మంది లబ్ధిదారులకు మేలు కలిగేలా సామాజిక భద్రత పింఛను మొత్తాన్ని రూ.4 వేలకు పెంచాటం, విద్యార్థులు, యువతలో నైపుణ్య గణన చేపట్టాలని, రాష్ట్ర వ్యాప్తంగా తొలి దశలో 183 అన్న క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించాలని తీర్మానించటం అభినందనీయమన్నారు. వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో వివిధ రంగాలు భ్రష్టుపట్టిన తీరుపై మొత్తం ఏడు శ్వేతపత్రాలు విడుదల చేయాలని తీర్మానించటం సహేతుకమైన నిర్ణయమని ఆయన అభివర్ణించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను దారుణంగా వంచిందని బాలాజి ఆరోపించారు. నిరుద్యోగుల కలలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మెగా డీఎస్సీ హామీని సాకారం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీచేయనందున ఈ ప్రభుత్వం మెగా డీఎస్సీని వీలైనంత వేగంగా పూర్తిచేయాలని భావిస్తోందని వెల్లడించారు. గత ఐదేళ్లపాటు నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురుచూశారని, ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో హడావుడిగా నోటిఫికేషన్ జారీచేసినా పరీక్షలు నిర్వహించేలోగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ప్రక్రియ నిలిచిపోయిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా సీఎం చంద్రబాబు మెగా డీఎస్సీ ఫైలుపైనే తొలి సంతకం చేశారని, గత ప్రభుత్వం తరహాలో అదిగో ఇదిగో అని నిరుద్యోగులను మభ్యపెట్టకుండా ఇచ్చిన హామీ ప్రకారం వీలైనంత వేగంగా భర్తీ పూర్తిచేయాలని క్యాబినేట్‌లో కూడా నిర్ణయం తీసుకోవడం నిరుద్యోగ యువతకు భరోసా కల్పించారని వెల్లడించారు.

## దివ్యాంగుడికి అండగా ఆప్ సబ్ కి ఆవాజ్



శతఘ్ని న్యూస్: వైజాగ్, కర్రీ దినేష్ విహార్ అనే ఒక దివ్యాంగుడు గత సంవత్సరం కాలంగా కలెక్టర్ ఆఫీస్లు, జీవీఎంసీ ఆఫీసులు చుట్టూ తిరుగుతూ కాఫీ షాపులు పర్మిషన్ కోసం వేడుకున్న పట్టించుకోని పరిస్థితిని ఆ దివ్యాన్గుడు రాష్ట్ర తెదేపా అధ్యక్షులు మరియు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ వద్దకు సమస్యను తీసుకువెళ్లారు. ఆ దివ్యాంగుడికి ఆప్ సబ్ కి అవాజ్ అనే ఎన్జీవో నుంచి వ్యాపారం పెట్టేందుకు ఆర్థికంగా సహాయం చేస్తామని ముందుకు వచ్చినా సరే ప్రభుత్వ ఆఫీసర్లు పట్టించుకోని పరిస్థితిని మొత్తం తెలియజేశారు. ఈ సమస్యను విన్న వెంటనే తన గుండె చలించిపోయి మీరు ఆఫీసర్ల చుట్టూ తిరగాల్సిన పనిలేదు మీరు ఓటు వేసి గెలిపించింది నన్ను వారిని కాదని గట్టిగా చెప్పి మీ వ్యాపార జోలికి ఎవరూ రాకుండా నేను చూసుకుంటా అని అభయమిచ్చారు. మీరు ఇప్పుడే ఇక్కడే షాపు పెట్టుకోమని మనోధైర్యం కలిగించారు. ఈ మాటలు విన్న ఆ దివ్యాంగుడు ఆనందంతో వ్యాపార స్థాపించడానికి సంసిద్ధమయ్యారు. అదే క్షణంలో ఆప్ సబ్ కి ఆవాజ్ జనరల్ సెక్రెటరీ అండ్ కో ఫౌండర్ అయినటువంటి కిరణ్ కుమార్ భావిశెట్టి ఇటువంటి నాయకుడిని నేను ఎక్కడ ఏనాడు చూడలేదని ప్రశంసించారు. ఈ కాఫీ షాపులు స్థాపించడానికి కావాల్సిన వివరాలన్నీ తమ వద్దకు తీసుకురావాలని ఆప్ సబ్ కి అవాజ్ సెక్రెటరీ ఆజ్ఞాపించారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆప్ సబ్ కి ఆవాజ్ ఎన్జీవో సభ్యులు మేడిద కృష్ణ, జోగింద్రనాథ్ సాయి, భాస్కర్ కొండేటి, సూర్య ప్రకాష్ పోలిశెట్టి, అడ్వకేట్ కరణం కళావతి, నాని కొమిరిశెట్టి, సుబ్బు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.


## జనసేనానికి వారాహి అమ్మవారి దీక్ష



శతఘ్ని న్యూస్: అమలాపురం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి అమ్మవారి దీక్ష మద్దతుగా గొల్లవిల్లికి చెందిన జనసేన కార్యకర్తలు యెరుబండి భద్ర, గనిశెట్టి కిషోర్, గనిశెట్టి శివ, దూలం వీరు, మద్దిరెడ్డి చరణ్, బన్నీ 11 రోజులపాటు దీక్ష చేస్తారు. ఇందులో భాగంగా పాలు, పండ్లు, ద్రవాహారం తీసుకుంటారు. గత ఏడాది జూన్ మాసంలో పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్ర చేపట్టారు. ఆ యాత్ర సందర్భంలోనూ వారాహి అమ్మవారికి పూజలు నిర్వహించి దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారికి మద్దతుగా అమలాపురం నియోజకవర్గం గొల్లవిల్లి గ్రామ జనసైనికులు స్థానికంగా ఉండే గ్రామ దేవత ఎల్లారమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. తమ అధినేత అమ్మవారి దయతో భవిష్యత్తులో మరింత ఉన్నతమైన పదవులు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేపట్టిన జనసేన నాయకులు ఎరుబండి భద్ర, గనిశెట్టి కిషోర్, పెరబత్తులరాజా, గనిశెట్టి శివ, దూలం వీరు, మద్దిరెడ్డి చరణ్, బన్నీలను ఉప్పలగుప్తం మండల కాపు అధ్యక్షుడు మద్దింశెట్టి సురేష్, ఉప్పలగుప్తం మండల జనసేన నాయకులు ఆకుల సూర్యనారాయణమూర్తి, ఆకుల బుజ్జి, సలాది నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుత్తాల బోసు, మద్దింశెట్టి చిట్టి, మంచెం బాలకృష్ణ, నాగిరెడ్డి మణికంఠ, పైపుడి వీరేంద్ర, గనిశెట్టి వీరు, గ్రామ ప్రజలు జనసైనికులు వీరిని అభినందించారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 26 జూన్ 2024




## పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బడేటి చంటి, రెడ్డి అప్పల నాయుడు





శతఘ్ని న్యూస్: ఏలూరు, విరామమెరుగక, విశ్రమించక, నిరంతరం శ్రమిస్తూ ప్రజాశ్రేయస్సుతో పాటూ నియోజకవర్గాభివృద్ధికి కృషిచేస్తానని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. నినాదమివ్వడమే కాదు తాను కూడా ఇచ్చిన మాటను సమర్ధవంతంగా అమలు చేసి చూపించేవారే నిజమైన నాయకులవుతారు. అటువంటి కోవకు చెందిన వారే మన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి. తనను కలిసేందుకు వచ్చే వారంతా తన కోసం బొకేలు, శాలువాలు వంటివి కాకుండా విద్యార్థులకు ఉపయుక్తమయ్యేలా నోటు పుస్తకాలను తీసుకురావాలని బడేటి చంటి పిలుపునిచ్చారు. ఆ నినాదాన్నందుకున్న పలువురు నాయకులు, కార్యకర్తలు నోటు పుస్తకాలను తీసుకువచ్చి ఆయనకు అందిస్తూ ఉన్నారు. అలా వచ్చిన పుస్తకాలను ఎక్కడికక్కడ విద్యార్థులకు పంపిణీ చేస్తూ వస్తున్నారు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి. తాజాగా ఏలూరులోని 9 వ డివిజన్ పరిధిలో ఉన్న తూర్పు వీధిలోని పిచ్చుకగుంట ఏరియాలో విఠలేశ్వర ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు తలపెట్టడం శుభపరిణామం అని, దీనికి నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించిన మన ఎమ్మెల్యే చంటి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. చాలా సంతోషంగానూ ఉందని, ఎమ్మెల్యే ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన కోరారు. ఇది చాలా మంచి కార్యక్రమం అని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం ప్రోత్సహించడం, ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి క్రమశిక్షణ నేర్పించడం, దానికి మన వంతుగా ఎంతో కొంత సాయం చేయడం అన్నవి చాలా శుభ పరిణామం అని అన్నారు. ఇటువంటి కార్యక్రమం వల్ల పిల్లల్లో నైపుణ్యం పొంది వారిలో చైతన్యం పెంచడానికి చాలా ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులతో పాటు 9 వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జీ ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, డివిజన్ ఇంచార్జీ కీర్తి కృష్ణ నాయుడు, జనసేన నాయకులు బుద్ధా నాగేశ్వరరావు, కంభంపాటి రామ్మోహన్ రావు, నందివాడ వెంకట రమణ, షేక్ కరీమ్, రాము, బొందిలి ప్రీతమ్, లోవరాజు, పెమ్మిశెట్టి నాని, భాను, జనసేన రవి, చిత్తరి శివ తదితరులు పాల్గొన్నారు.

